క్లుప్తంగా

ఏపీ సీడ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



భీమవరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: తణుకు ఏపీ సీడ్స్‌లో కాంట్రాక్టు విధానం రద్దుచేసి కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ అధ్యక్షుడు జేఎన్‌వీ గోపాలన్ డిమాండ్ చేశారు. మంగళవారం భీమవరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ ఏపీ సీడ్స్ ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఏపీ సీడ్స్ కార్మికుల ఆందోళనకు సీఐటీయూ పూర్తి మద్దతునిస్తుందని జిల్లాలో అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి వాసుదేవరావు, ఎం ఆంజనేయులు, లారెన్స్ కుమారి, డేగల నాగు, మునియా పాల్గొన్నారు.

బాలకార్మికులను పనిలోకి తీసుకుంటే చర్యలు

సాక్షి, భీమవరం: దుకాణాలు, ఫ్యాక్టరీలు, సంస్థల్లో బాలకార్మికులను పనిలోకి అనుమతిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని భీమవరం 2వ సర్కిల్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె శివనాగమల్లేశ్వరరావు మంగళవారం హెచ్చరించారు. భీమవరం టుటౌన్, ఉండి, కాళ్ల, ఆకివీడు మండలాల పరిధిలోని దుకాణాలు, ఫ్యాక్టరీలు, సంస్థల యజమానులు కార్మికులను ప్రమాదకరమైన పనులకు అనుమతించకూడదని, మహిళా కార్మికులకు అదనంగా 5 రోజుల క్యాజువల్ లీవులు తప్పనిసరిగా ఇవ్వాలని శివనాగమల్లేశ్వరరావు ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



పెదపుల్లేరులో న్యాయవిజ్ఞాన సదస్సులో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉండి: మే13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులంతా వినియోగించుకోవాలని భీమవరం ప్యానెల్ న్యాయవాది పీ అంబేడ్కర్ అన్నారు. మంగళవారం ఉండి మండలం పెదపుల్లేరులో భీమవరం మండలం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును సర్పంచ్ కరణం పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ అనేది కక్షిదారులకు చాలా మంచి అవకాశమన్నారు. మధ్యే మార్గంగా సమస్యలను సులభంగా పరిష్కరించుకునే అవకాశం దీని వల్ల లభిస్తుందన్నారు. సమయం, ధనం, వృథా కాకుండా న్యాయం పొందవచ్చన్నారు. కేసుల రాజీ కోసం కక్షిదారులు తమ న్యాయవాదులను, పోలీసువారిని సంప్రదించి అర్జీల రూపంలో కోర్టుకు తెలియజేయాలన్నారు. కేసులు రాజీ చేసుకుని సత్వర న్యాయం పొందాలన్నారు. కార్యక్రమంలో ప్యానల్ లాయర్ బీ సునీల్‌కుమార్, సర్పంచ్ కరణం పార్వతీ, కార్యదర్శి కే శివాజీ, ఏఎస్సై అడబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

విస్సాకోడేరు పంచాయతీ పాలకవర్గానికి సన్మానం



విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పాలకోడేరు: విస్సాకోడేరు పంచాయతీకి జిల్లా అవార్డు వచ్చిన సందర్భంగా వలంటీర్లు అభినందన సభ ఏర్పాటు చేసి సర్పంచ్, పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామానికి క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినందుకు సంతోషం వ్యక్తపరుస్తూ స్వగతి ఏజెన్సీ ద్వారా సేవలందిస్తున్న ఎద్వర్డను, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి అభినందిస్తూ వారికి సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ రూ.25 వేలు నగదు రివార్డు ప్రకటించారు. ఈ సమావేశంలో పంచాయతీ పాలకవర్గం, సచివాలయ సిబ్బంది, మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, పిన్నమరాజు సహదేవరాజు, దుండి అశోక్ బాబు, జోషి, కొండపల్లి శ్రీను, పృధ్వి రాజు, చల్ల బోయిన పాపారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ వెంకట సాయిబాబా మందిరంలో 12వ వార్షికోత్సవ మహోత్సవాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. మందిరం వ్యవస్థాపకుడు చైర్మన్ మల్లినీడి తిరుమలరావు (బాబి) ప్రత్యేక పూజలు చేశారు. మల్లినీడి సుధాకర్, సాయి భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సొంతింటి కల నెరవేర్చిన సీఎం జగన్

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు
- కుముదవల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

పాలకోడేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేర్చారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు అన్నారు. పాలకోడేరు మండలంలోని కుముదవల్లి గ్రామం గతంలో తెలుగుదేశం పార్టీకి పట్టున్న గ్రామం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజోపయోగ పథకాల కారణంగా నేడు పూర్తిగా గ్రామస్తులు వైఎస్సార్ కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నారని ఆపార్టీ నాయకులు అన్నారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించినప్పుడు ఈ విషయం స్పష్టమైంది. పీవీఎల్ వెంట తండోప తండాలుగా ప్రజలు కదిలి వెళ్లారు. జై జగన్ అంటూ



కుముదవల్లిలో లబ్ధిదారులకు బ్రోచర్లను అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు

జేజేలు పలికారు. పీవీఎల్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి, పాలన ఎలా ఉంది ఏమైనా సమస్యలున్నాయా అని తెలుసుకున్నారు. అనంతరం పీవీఎల్ నరసింహారాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వల్లనే నేడు సుఖంగా ఉన్నామని మరలా ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. వృద్ధులందరూ ప్రతి నెలా ఠంచన్‌గా పింఛన్ అందుతోందని, చాలా సంతోషంగా ఉన్నామంటున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత గూడు కల ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. నవరత్నాలు పేరిట సక్రమంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు, భూపతి రాజు రవి కుమార్ రాజు, భూపతి రాజు జగన్నాథ రాజు, అంగరాజు సత్తిబాబు, తొమ్మిదేళ్ల సుబ్రహ్మణ్యం, మంచిన నరేష్, పిట్ల శ్రీనివాస్, గుమ్ముళ్ల మోషే, తోట సంసోను, పీతల రవీంద్ర, వడ్డీ నవీన్, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, ఎంపీటీసీలు తోట ఆలిస్ మేరీ, కాటూరి శాంత కుమారి, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, గుండు నాగేశ్వరరావు, విస్సాకోడేరు, కలువపూడి సొసైటీ చైర్మన్లు పెన్మత్స దుర్గ ప్రసాద్ రాజు గెడ్డం జోషి, సాగిరాజు హరి వర్మ, కడలి శ్రీనివాస్, బొక్కా రాంబాబు నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు వలంటీర్లు పాల్గొన్నారు.

భూ సర్వే పనులు సక్రమంగా చేయాలి

నరసాపురం: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాల నిమిత్తం చేయాల్సిన సర్వే పనులు సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కె. వెంకటేశ్వర్లు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ తన ఛాంబర్‌లో వార్డు సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు, వివిధశాఖల మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వార్డు ప్లానింగ్ కార్యదర్శులకు రీసర్వే ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డును యూనిట్‌గా తీసుకుని సర్వే చేయాల్సి ఉందన్నారు. పట్టణం మొత్తం సమగ్ర సర్వే ప్రాతిపదికపై సర్వే రికార్డులు డిజిటలైజేషన్ ద్వారా అప్డేట్ చేయడం, ఫీల్డ్ సర్వే, హద్దులు గుర్తించడం లాంటి 8 సర్వే పనులు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని అధికారులందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్సార్ సీపీ ఘన విజయమే లక్ష్యంగా పనిచేయాలి

కాళ్ల: సంక్షేమ ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు, వైఎస్సార్ సీపీ ఘన విజయమే లక్ష్యంగా పనిచేయాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. కాళ్ల మండలం పెదఅమీరం పార్టీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా వైసీపీ యూత్ వింగ్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, పశ్చిమగోదావరి జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు కుంచనపల్లి విస్టన్ బాబు తదితరులు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారితో ఆయన చర్చించారు. పార్టీ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తూ, 175 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని హితవు పలికారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామ కృష్ణంరాజు, ఉండి మండల కన్వీనర్ పెనుమత్స ఆంజనేయరాజు, సాగిరాజు హరి వర్మ, గుండు నాగేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.



పెదఅమీరంలో పీవీఎల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పార్టీ యూత్ వింగ్ కోఆర్డినేటర్లు

వైఎస్సార్ సీపీ పటిష్టానికి యూత్ సభ్యులు కృషి చేయాలి

సాక్షి, భీమవరం: వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయడానికి పార్టీకి చెందిన యూత్ ఎక్కువగా కృషి చేయాలని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పార్టీ రీజినల్ యూత్ అధ్యక్షుడు జక్కంపూడి గణేష్ స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా విద్యార్థుల సంక్షేమానికి రూ.వేలకోట్ల నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. పార్టీలో యువత విభాగం కీలకంగా వ్యవహరించాలని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందించేందుకు యువత కృషి చేయాలని సూచించారు. అనంతరం పార్టీ యూత్ కమిటీల నియామకంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుంచనపల్లి విల్సన్‌బాబు పాల్గొన్నారు.



భీమవరంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను కలిసిన వైఎస్సార్ సీపీ యూత్ రీజినల్ అధ్యక్షుడు గణేష్

29 నుంచి కాళ్లకూరు వెంకన్న కల్యాణోత్సవాలు

కాళ్ల: మండలంలోని కాళ్లకూరులో స్వయంభూ వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు ఈనెల 29 నుంచి మే 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ దండు వెంకటకృష్ణంరాజు, ఈఓ ఎం.అరుణ్‌కుమార్ తెలిపారు. ఆలయ వార్షికోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, పుస్తకాలు ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ప్రధాన అర్చకులు ఎస్టీకేఎస్ అప్పలచార్యులతో కలిసి మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా 29న సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణ వేడుకలతో శ్రీకారం, 30న స్వామివారిని పెళ్లి కుమారుడిగా, అమ్మవార్లను పెళ్లి కుమార్తెలుగా అలంకరణ, మే నెల 1 తేదీ సోమవారం రాత్రి కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. 5వ తేదీ శుక్రవారం సాయంత్రం అశేష భక్త జనం మధ్య స్వామివారికి రథోత్సవం నిర్వహిస్తామన్నారు.



కాళ్లకూరు దేవస్థానంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

స్వామివారి కల్యాణోత్సవాల ముగింపు సందర్భంగా 13వ తేదీ శనివారం అఖండ అన్న సమారాధన నిర్వహించనున్నట్లు వారు స్పష్టం చేశారు. స్వామివారి వార్షిక కల్యాణ మహోత్సవాలు పురస్కరించుకుని ప్రతి రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ధర్మకర్తల మండలి చైర్మన్, ఈఓ తెలిపారు.

రసవత్తరంగా నాయీబ్రాహ్మణ సంఘం క్రికెట్ పోటీలు

సాక్షి, భీమవరం: భీమవరం డీఎన్నార్ కళాశాల ఆవరణలోని గన్నాబత్తుల క్రీడా మైదానంలో నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి నాయీ బ్రాహ్మణ క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం పోటీల నిర్వాహకుడు కోడూరి రామకృష్ణ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా భీమవరంలో రాష్ట్రస్థాయిలో నాయీ బ్రాహ్మణ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఈ పోటీల్లో 14 జట్లు పాల్గొంటున్నాయన్నారు. ప్రస్తుతం లీగ్ మ్యాచ్‌లు జరుగుతుండగా పోటీల్లో తిరుపతి, రాజమహేంద్రవరం, తాడేపల్లిగూడెం, విజయవాడ, భీమవరం, ఏలూరు జట్లు తలపడ్డయన్నారు. మే 12న పోటీలు ముగుస్తాయని విజేతలకు నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. పోటీలను క్రికెట్ పోటీల కమిటీ సభ్యులు పాతర్లపల్లి చిన్న, భీమవరపు వెంకట్, ఏసు, సాయి, ప్రవీణ్, మనోహర్, మల్లేశ్వరరావు, సత్తిపండు, సూరి తదితరులు పర్యవేక్షించారు.



భీమవరం డీఎన్నార్ కళాశాల ఆవరణలో క్రికెట్ పోటీ

కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలింపు

ఆకివీడు: రబీ ధాన్యం మాసూళ్లు వేగంగా కొనసాగడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇబ్బడి ముబ్బడిగా ధాన్యం చేరుకుంటున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కాటా వేసిన అనంతరం కేటాయించిన మిల్లులకు ధాన్యం చేరాల్సి ఉంది. వేబ్రిడ్జి వేసిన అనంతరం ధాన్యం ఆయా మిల్లులకు చేరేందుకు ఆన్‌లైన్ విధానంలో సర్వర్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో మండలంలోని అజ్జమూరు గోడౌన్ వద్ద మాదివాడ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం వందలాది ధాన్యం బస్తాలతో 20కి పైగా ట్రాక్టర్లు నిలిచిపోయాయి. ఆన్‌లైన్‌లో మిల్లుకు కేటాయించే విధానంలో సర్వర్ లోపంతో ధాన్యం మిల్లులకు చేరడంలో ఆలస్యమవుతోంది. కస్టోడియన్ అధికారులు ట్రాక్టర్లలో లోడు అయిన ధాన్యాన్ని ఆయా మిల్లుల వద్ద దిగుమతి చేయించుకోవాల్సి ఉంది. రైతుల నుంచి 105 బస్తాల వరకూ ధాన్యం కొనుగోలు చేసుకోవచ్చునని ప్రభుత్వం తాజాగా ఆదేశాలివ్వడంతో అధిక దిగుబడులు వచ్చిన రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. మండలంలోని ఏడు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మంగళవారం నాటికి 1,720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మండల వ్యవసాయాధికారిణి ఎమ్మార్పీ. ప్రియాంక చెప్పారు.



మండలంలోని అజ్జమూరు వేబ్రిడ్జి వద్ద ధాన్యం లోడు ట్రాక్టర్లు



వేబ్రిడ్జి రశీదు కోసం ఎదురు చూస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు

జాతీయస్థాయి హ్యాకథాన్ పోటీల్లో జోషిత ప్రతిభ

సాక్షి, భీమవరం: జాతీయస్థాయిలో నిర్వహించిన హ్యాకథాన్ పోటీల్లో నగదు బహుమతి పొందిన భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని నూలు జోషితను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్‌సెల్ డీన్ కేఆర్ సత్యనారాయణ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన కోడింగ్ కాంపిటీషన్‌లో 68 వేల మంది పాల్గొనగా వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మందిని ఎంపిక చేసి వారిని 20 బృందాలుగా ఏర్పాటు చేసి హ్యాకథాన్ పోటీలు నిర్వహించిందన్నారు. వాటిలో రెండు బృందాలను విజేతలుగా ఎంపిక చేయగా ఒక బృందంలో తమ కళాశాల విద్యార్థిని జోషిత రూ. 30 వేలు నగదు బహుమతి గెల్చుకున్నట్లు వివరించారు. అనంతరం విద్యార్థి జోషితను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంతవర్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం జగపతిరాజు, ఈసీఈ హెడ్ ఎస్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



జాతీయస్థాయి హ్యాకథాన్ పోటీల్లో సత్తాచాటిన జోషితను అభినందిస్తున్న దృశ్యం

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

కాళ్ల: ప్రతి ఒక్కరు పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమకాటు బారిన పడకుండా ఉండవచ్చని కాళ్ల పీహెచ్‌సీ డాక్టర్ ఎం.గులాబ్ రాజ్ కుమార్ అన్నారు. కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మలేరియాపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిహెచ్‌ఓ విజయవతి, ఎంపీహెచ్‌ఈఓ లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియా నివారణపై ర్యాలీ

ఉండి: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యాధికారి డాక్టర్ బీ సాయిచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఉండి పీహెచ్‌సీ వద్ద సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మలేరియా రాకుండా, వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. దోమల వ్యాప్తిని అరికడితేనే మలేరియాను నివారించవచ్చునని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఆర్ రామకృష్ణ,ఎంపీహెచ్‌ఓ లక్ష్మీకుమారి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఆకివీడు: రబీ ధాన్యం మాసూళ్లు వేగంగా కొనసాగడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇబ్బడి ముబ్బడిగా ధాన్యం చేరుకుంటున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కాటా వేసిన అనంతరం కేటాయించిన మిల్లులకు ధాన్యం చేరాల్సి ఉంది. వేబ్రిడ్జి వేసిన అనంతరం ధాన్యం ఆయా మిల్లులకు చేరేందుకు ఆన్‌లైన్ విధానంలో సర్వర్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో మండలంలోని అజ్జమూరు గోడౌన్ వద్ద మాదివాడ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం వందలాది ధాన్యం బస్తాలతో 20కి పైగా ట్రాక్టర్లు నిలిచిపోయాయి. ఆన్‌లైన్‌లో మిల్లుకు కేటాయించే విధానంలో సర్వర్ లోపంతో ధాన్యం మిల్లులకు చేరడంలో ఆలస్యమవుతోంది. కస్టోడియన్ అధికారులు ట్రాక్టర్లలో లోడు అయిన ధాన్యాన్ని ఆయా మిల్లుల వద్ద దిగుమతి చేయించుకోవాల్సి ఉంది. రైతుల నుంచి 105 బస్తాల వరకూ ధాన్యం కొనుగోలు చేసుకోవచ్చునని ప్రభుత్వం తాజాగా ఆదేశాలివ్వడంతో అధిక దిగుబడులు వచ్చిన రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. మండలంలోని ఏడు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మంగళవారం నాటికి 1,720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మండల వ్యవసాయాధికారిణి ఎమ్మార్పీ. ప్రియాంక చెప్పారు.



ఉండి పీహెచ్‌సీ వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



పాలకోడేరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దోమల నిర్మూలనతో వ్యాధులు దూరం

పాలకోడేరు:దోమల నివారణ ద్వారానే జ్వరాలను నియంత్రించవచ్చని పాలకోడేరు పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ రంగనాయుడు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని పాలకోడేరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ రంగం నాయుడు నేతృత్వంలో దోమలపై అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. డాక్టర్ రంగనాయుడు మాట్లాడుతూ మలేరియా జ్వరాలను అదుపు చేయాలంటే దోమల నిర్మూలనతోనే సాధ్యపడుతుందని అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అనంతరం వైద్య సిబ్బంది పాలకోడేరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వైఎస్సార్ గోపాలకృష్ణ, హెచ్ ఓ సత్యనారాయణ, సూపర్వైజర్లు శంకర్, అయ్యప్ప శ్రీనివాస్, అమ్మాజీ, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు. గొరగనమూడి పంచాయతీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో దోమలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

కనుల పండువగా అమ్మవార్ల తెప్పోత్సవం

కాళ్ల: మండల కేంద్రమైన కాళ్లలో గ్రామ దేవతలు మహంకాళమ్మ, వెంకమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ వెనుకవైపు ఉన్న పెదపాపయమ్మ చెరువులో అమ్మవార్ల తెప్పోత్సవం సోమవారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. ముందుగా గ్రామానికి చెందిన గనిశెట్టి శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాణసంచా కాల్పులు ఆకట్టుకున్నాయి. భక్తులు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంది. భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. రాష్ట్రీయ రహదారి పక్కనే ఆలయం ఉండడంతో రద్దీ కారణంగా వాహన దారులకు ఇబ్బంది లేకుండా కాళ్ల పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఆధ్యాత్మికతతోనే ప్రపంచ శాంతి

ఆకివీడు: ప్రపంచ శాంతి కోసం సద్గురు గణపతి సచ్చిదానంద స్వామీజీ తన శిష్యులతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్ని నిత్యం చేయిస్తున్నారని గురుదత్త శిష్యులు, వైసీపీ నాయకులు నంద్యాల సీతారామయ్య చెప్పారు. మండలంలోని కుప్పనపూడిలోని ఆయన నివాసం వద్ద జయలక్ష్మీ మాత ఆలయంలో ఆమె జయంతిని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి, శాంతి హోమం, 40 సార్లు హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం చేయడం ద్వారా భూమిపై శక్తి పెరుగుతుందని స్వామీజీ చెప్పినట్లు ఆయన వివరించారు. త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ మాట్లాడుతూ జయమాతాజీ జయంతి వేడుకల్ని వైభవంగా నిర్వహించడం, ప్రపంచ శాంతి కోసం హోమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, మాదివాడ దేవస్థానం చైర్మన్ గునుకుల కొండయ్య, గుండా సుందర రామనాయుడు, ఎస్కే. హుస్సేన్, అందే రాజబాబు, కేశిరెడ్డి దుర్గారావు, దిలీప్, గేదల అప్పారావు, ముత్యాల శ్రీనివాసరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.



కుప్పనపూడిలో లక్ష్మీ గణపతి శాంతి హోమంలో పూర్ణాహుతి చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఘనంగా జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి



ఆదిశంకరాచార్యులకు పూజ చేస్తున్న భక్తులు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం మావుళ్ళమ్మవారి దేవస్థానంలో జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా అర్చకుడు మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మానేపల్లి నాగేశ్వరరావు, ధర్మకర్తలు రామాయణం సత్యనారాయణ, ముత్యాల రామారావు, సీహెచ్ నాగ శేషగిరి, ఎం.సుందరరావు, టి.భాగ్య లక్ష్మి, కె.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.